జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం

## స్టేట్ రౌండప్
STATE ROUNDUP

సోమవారం 20, అక్టోబర్ 2025

www.prajajyothinews.com

## అన్నదాన ప్రభువే శరణమయ్యప్ప

- నంద్యాల జిల్లాకు చేరుకున్న అయ్యప్ప స్వాముల పాదయాత్ర
- స్వాములకు బిక్షఏర్పాటు చేసిన గౌండ్ల మహేశ్వరి వెంకటేష్ గౌడ్, శాలిని లక్ష్మీ నరసింహ గౌడ్ అనసూయ



వివరాలు 5లో..



- హైడ్రా తీసుకువచ్చి పేద ప్రజలు ఇల్లు కూల్చారు
- పెద్దలను బెదిరించి డబ్బులు వసూలు చేయడం హైడ్రా లక్ష్యం
- రెండేళ్లలో తిరిగి రాష్ట్రంలో బిఆర్ఎస్ ప్రభుత్వం రావడం ఖాయం
- అధికారంలోకి వచ్చాక సుల్తాన్ పల్లి, ఘాన్సిమియ గూడ భూములపై విచారణ జరిపిస్తాం
- బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ మాజీమంత్రి కేటీఆర్
- మాజీ మంత్రి సబితా రెడ్డి ఆధ్వర్యంలో శంషాబాద్ మాజీ ఎంపీపీ చెక్కల ఎల్లయ్య 500 మందితో బిఆర్ఎస్ లో చేరిక
- బిఆర్ఎస్ భవన్ లో మాజీ ఎంపీపీ చెక్కల ఎల్లయ్యకు పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించిన కేటీఆర్

**రాజేంద్రనగర్, అక్టోబర్ 19 (ప్రజా జ్యోతి)** కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడడంతో తెలంగాణ రాష్ట్రంలో రియల్ ఎస్టేట్ పై ఎనలేని దెబ్బ తగిలిందని బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ మాజీ మంత్రి కేటీఆర్ అన్నారు. మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డి, రాజేంద్రనగర్ నియోజకవర్గం బిఆర్ఎస్ పార్టీ ఇంచార్జ్ కార్తీక్ రెడ్డి ఆధ్వర్యంలో రంగారెడ్డి జిల్లా శంషాబాద్ మండలం మాజీ ఎంపీపీ చెక్కల ఎల్లయ్య, మాజీ సర్పంచ్ చెక్కల చంద్రశేఖర్ దాదాపు 500 మంది తన అనుచరులతో ఆదివారం హైదరాబాద్లో బిఆర్ఎస్ భవన్లో బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ మాజీ మంత్రి కేటీఆర్ సమక్షంలో బిఆర్ఎస్ పార్టీలో చేరారు. పార్టీలో చేరిన వారికి కేటీఆర్ బిఆర్ఎస్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ ఏర్పడ్డప్పు నుంచి రియల్ ఎస్టేట్ వ్యాపారం పూర్తిగా కొంటుపడిందని అన్నారు. కూతుళ్ల పెళ్లిలు చేయాలన్న, పిల్లల చదువులకు భూముల అమ్మాలన్న కొనేవారే కరువయ్యారన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడ్డ వెంటనే హైడ్రానిక్ తీసుకువచ్చి పేద ప్రజల ఇల్లు కూల్చడమే లక్ష్యంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ముందుకు వెళ్తున్నారన్నారు. హైడ్రా కేవలం పేద ప్రజలు ఉండడానికి నిర్మించుకున్న ఇండ్లనే కొలుస్తుంది కానీ పెద్ద పెద్ద వ్యాపారస్తులై జోలికి వెళ్లడం లేదన్నారు. వారిని బెదిరించి డబ్బులు వసూలు చేయడం లక్ష్యంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హైడ్రాను ఉపయోగించుకుంటున్నారన్నారు. నార్సింగి మున్సిపాలిటీ పరిధిలోని మూసి ఒడ్డున కడుతున్న నిర్మాణం వద్దకు హైడ్రా ఎందుకు వెళ్ళదని ప్రశ్నించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సొంత అన్నది చెరువుల ఇల్లు ఉంటే కూల్చడం లేదు, పట్నం మహేందర్ రెడ్డి కొత్వాల్ గూడ హిమాయత్ సాగర్ చెరువు లోనే ఉంది, మంత్రి వివేక్ వెంకటస్వామిది, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, కెవిపి రామచంద్ర రావు వీళ్ళందరివి ఎఫ్టిఎల్ బఫర్ జోన్ పరిధిలో ఉన్నాయని ఇవి హైడ్రాకు కనిపించడం లేదా అన్నారు. పేదల ఎక్కువలుస్తున్నారు మరి వీటి జోలికి ఎందుకు వెళ్లడం లేదన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాష్ట్రంలోని కోటి మంది మహిళలను కోటీశ్వరులు చేస్తానని చెప్పుకోవడం కాదు మొదట కళ్యాణ లక్ష్మి పథకానికి తులం బంగారం పెడతానని హామీ ఇచ్చావు కదా అది నెరవేర్చు అన్నారు. రాజేంద్రనగర్ అభివృద్ధిని అడ్డుకున్నది ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ అభివృద్ధి కొరకు పార్టీ మారాలని చెప్పుకుంటున్నారు కానీ ఎవరి అభివృద్ధి కొరకు మారారో చెప్పాలన్నారు. రాబోయే రెండేళ్లలో రాష్ట్రంలో బిఆర్ఎస్ పార్టీ అధికారంలోకి రావడం ఖాయమని, అధికారంలోకి వచ్చాక శంషాబాద్ మండలంలోని సుల్తాన్ పల్లి, ఘాన్సిమియ గూడ భూములపై విచారణ జరిపి చర్యలు తీసుకుంటామన్నారు ఎవరిని వదిలిపెట్టే ప్రసక్తి లేదన్నారు. ప్రతి ఒక్కరు బిఆర్ఎస్ పార్టీ బలోపేతానికి కృషి చేయాలని పిలుపునిచ్చారు. టిఆర్ఎస్ పార్టీలో చేరిన వారు సహకార సంఘం డైరెక్టర్లు ప్రమోద్, నరసింహ, మాజీ ఎంపిటిసిలు గణేష్, గోపాల్ నాయక్, మాజీ సర్పంచ్ ఇస్రా నాయక్, మాజీ ఉపసర్పంచులు బుద్ధం నారాయణ, మహేష్ యాదవ్, సురేష్ నాయక్, తోపాటు దాదాపు 500 మంది బిఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో శంషాబాద్ మండలానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## మానసిక, శారీరక ఉల్లాసానికి
# దోహదపడేవి క్రీడలు

-మల్కీజుగూడలో నియోజకవర్గ వాలీబాల్ టోర్నమెంట్

5 లో..



## దీపావళి పండుగను ప్రతి ఒక్కరూ
# సంతోషంగా జరుపుకోవాలి

-మణికొండ మున్సిపాలిటీ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు సీతారాం దూళిపాక

-మణికొండ మున్సిపల్ కార్మికులకు దుస్తువులు పంపిణీ



# దీపావళి పండుగను ప్రతి ఒక్కరూ సంతోషంగా జరుపుకోవాలి

**-మణికొండ మున్సిపాలిటీ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు సీతారాం దూళిపాక**
**-మణికొండ మున్సిపల్ కార్మికులకు దుస్తువులు పంపిణీ**





**రాజేంద్రనగర్, అక్టోబర్ 19 (ప్రజా జ్యోతి)** దీపావళి పండుగను ప్రతి ఒక్కరూ సంతోషంగా జరుపుకోవాలని మణికొండ మున్సిపాలిటీ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు సీతారాం దూళిపాక అన్నారు. రంగారెడ్డి జిల్లా రాజేంద్రనగర్ నియోజకవర్గం మణికొండ మున్సిపాలిటీ పరిధిలోని వెంకటేశ్వర కాలనీ అసోసియేషన్ అధ్యక్షుడు బొమ్మ ఉపేంద్ర నాథ్ రెడ్డి, సతీమణి సుజాత ఆధ్వర్యంలో ఆదివారం మణికొండ మున్సిపాలిటీ లోని పారిశుద్ధ్య కార్మికులకు మరియు వెంకటేశ్వర కాలనీ అపార్ట్మెంట్లో పనిచేసే కార్మికులకు ఉచితంగా దీపావళి పండుగ సందర్భంగా బట్టలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మున్సిపాలిటీ అన్ని రంగాలలో అభివృద్ధి చెందడంలో మున్సిపల్ కార్మికులకు కూడా పాత్ర ఎంతైనా ఉందన్నారు. వారు ఉదయాన్నే లేచి రోడ్లు కాలనీలు శుభ్రం చేయడం వల్లే మనకు అందంగా కనిపిస్తున్నాయని అలాంటి వారి సేవలను గుర్తించి వారిని అన్ని విధాల ఆదుకునేందుకు ఎల్లప్పుడూ సిద్ధంగా ఉంటానని అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు కుంభగట్ల ధనరాజ్, గడ్డమీది నరేందర్, అందే లక్ష్మణరావు తదితరులు పాల్గొన్నారు.

# దీపావళి వేడుకల్లో అనాధ పిల్లల తో ఆనందం పంచుకున్న "టీం వి ఫర్ యు ఫౌండేషన్"

**సికింద్రాబాద్, అక్టోబర్ 19 (ప్రజా జ్యోతి):** దీపావళి పండుగను ఆనందంగా జరుపుకునే క్రమంలో "టీం వి ఫర్ యు ఫౌండేషన్" ఆధ్వర్యంలో అద్భుతమైన సేవా కార్యక్రమం చేపట్టింది. రఘునందన్ మామిళ్లపల్లె దాత సహకారం తో అమన్ వేదిక లోని అనాధ నిరుపేద పిల్లలతో కలిసి దీపావళి పండుగను జరుపుకున్నారు. ఈ సందర్భంగా పిల్లలకు స్వీట్ బాక్సులు, క్రాకర్లు అందజేసి వారితో పండుగ సందడి పంచుకున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎఫ్ టీ పి సి తెలంగాణ మీడియా చైర్మన్ మున్నూరు చందు, జర్నలిస్ట్ అసోసియేషన్ అధ్యక్షులు సత్యం హాజరై పిల్లలతో కాసేపు గడిపారు. పిల్లలలో ఆనందం నింపిన ఈ కార్యక్రమం అందరినీ ఆకట్టుకుంది. టీం వి ఫర్ యు ఫౌండేషన్ చైర్మన్ భానుమతి సుంకరి, ప్రధాన కార్యదర్శి రామ్ సుంకరి మాట్లాడుతూ ప్రతి పండుగలో మనతో పాటు సమాజంలో వెనుకబడిన పిల్లలు కూడా సంతోషంగా జరుపుకోవాలన్నదే మా లక్ష్యం. రాబోయే రోజుల్లో ఇలాంటి సేవా కార్యక్రమాలను మరింత విస్తృతంగా నిర్వహిస్తాం" అని తెలిపారు. ఈ సందర్భంగా రఘునందన్ మామిళ్లపల్లె మాట్లాడుతూ పండుగ అంటే వెలుగులు మాత్రమే కాదు, మనసులను వెలిగించడం కూడా అని ఆర్ఫనేజ్ పిల్లలతో పండుగను జరుపుకోవడం ఎంతో సంతృప్తిని



ఇస్తుంది అన్నారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ సభ్యులు, సేవా కార్యకర్తలు, స్థానికులు పెద్ద సంఖ్యలో పాల్గొని దీపావళి ఉత్సాహాన్ని నిండుగా ఆస్వాదించారు. దీపావళి అంటే వెలుగుల పండుగ%ౌ% ఈ సారి ఆ వెలుగులు పిల్లల ముఖాల్లో కనిపించాయి తెలిపారు.

# మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం అదజేత



**తలకొండపల్లి అక్టోబర్ 19 (ప్రజాజ్యోతి):**రంగారెడ్డి జిల్లా తలకొండపల్లి మండల పరిధిలోని మెదక్ పల్లి గ్రామానికి చెందిన దరువుల అంజయ్య(48) అనే వ్యక్తి ఆదివారం ఉదయం మృతి చెందాడు. కుటుంబ సభ్యుల వివరాల ప్రకారం గత కొన్ని రోజుల క్రితం కొబ్బరి చెట్టు పైనుంచి కిందపడి నడుముకు కాలు ప్యాక్చర్ అయినట్లు వారు పేర్కొన్నారు. ఇటీవల అతను శరీరానికి ఇన్ఫెక్షన్ గురై అకస్మాత్తుగా ఆదివారం ఉదయం మృతి చెందాడు. ఈ విషయం స్థానిక నాయకులు దర్వుల శంకర్ ద్వారా తెలుసుకున్న ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ తలకొండపల్లి మాజీ జెడ్పీటీసి ఉప్పల వేంకటేశ్ బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించి బాధిత కుటుంబ సభ్యులకు 3వేల రూపాయల ఆర్థిక సహాయం అందజేశారు. మృతునికి భార్య దరువుల లక్ష్మమ్మ, కుమారుడు రాజు ఉన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు దరువుల శంకర్, మాజీ ఉపసర్పంచ్ షానమని నరేష్ రాజ్, ఈశ్వర్ గౌడ్, దరువుల రజనీకాంత్, రామచంద్రయ్య, గోపాల్, యాదయ్య, పాండు, దశరథం, నవీన్, మహేష్, వెంకటయ్య, రాములు, గణేష్, మహేష్, సంపత్, విజయ్, కృష్ణ, చిన్న యాదయ్య, చిన్న రాములు, పెంటయ్య, లక్ష్మయ్య తదితరులున్నారు.

# పవర్ బోర్ సమస్య పరిష్కారం వైపు చర్యలు శ్రీ గణేష్..

**ఎమ్మెల్యే శ్రీ గణేష్ కు పవర్ బోర్ ఏర్పాటు చేయాలని వినతి పత్రం..**

**బోయిన్ పల్లి, అక్టోబర్ 19. (ప్రజా జ్యోతి):** కంటోన్మెంట్ మడ్ఫోర్డ్ ప్రాంతంలోని తిరు తుల్కంతమ్మన్ దేవాలయంలో ఉన్న పవర్ బోర్ చెడిపోయి ఎన్నో ఏళ్లుగా భక్తులు మంచినీటి ఎద్దడితో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఈ సమస్యను పరిష్కరించాలన్న డిమాండ్తో ఆదివారం ఆ ప్రాంత వాసులు కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీ గణేష్ ని కలిసి పవర్ బోర్ ఏర్పాటు చేయాలని వినతి పత్రం అందజేశారు. వినతి పత్రం స్వీకరించిన ఎమ్మెల్యే శ్రీ గణేష్ భక్తులు ఎదుర్కొంటున్న ఇబ్బందులను గుర్తించి అతి త్వరలో దేవాలయ ప్రాంగణంలో కొత్త పవర్ బోర్ వేయించి మంచినీటి ఎద్దడిని నివారిస్తానని హామీ ఇచ్చారు.



# స్మశాన వాటికల్లో పూజల కోసం పరిశుభ్రత కార్యక్రమం లో జంపన ప్రతాప్..



**బోయినపల్లి,అక్టోబర్ 19. (ప్రజా జ్యోతి):**న్యూ బోయినపల్లి చిన్నతోకట్ట, బాపూజీనగర్, ఓల్డ్ ఎయిర్పోర్ట్ రోడ్లో మౌంట్ కర్మేల్ స్కూల్ ఎదురుగా ఉన్న స్మశాన వాటి కల్లో పూజల కోసం కంటోన్మెంట్ బోర్డు అధికారులు పరిశుభ్రత కార్యక్రమాలు చేపట్టారు. ఈ సందర్భంగా కంటోన్మెంట్ బోర్డు మాజీ ఉపాధ్యక్షులు జంపన ప్రతాప్ ఆదివారం స్మశాన వాటికల్లో జరుగుతున్న పరిశుభ్రత పనులను ప్రత్యక్షంగా పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, దీపావళి సందర్భంగా స్థానికులు తమ పూర్వికుల సమాధుల వద్ద పూజలు చేసి, దీపాలు వెలిగించి, నైవేద్యం సమర్పించడం పరంపరగా కొనసాగుతోందని తెలిపారు. ఈ పూజలు చేయడం ద్వారా మరణించిన వారి ఆత్మలకు శాంతి లభిస్తుందనే విశ్వాసం ప్రజల్లో ఉందన్నారు. అలాగే బోర్డు అధికారులు, సిబ్బంది సమన్వయంతో స్మశాన వాటికలు పూర్తిగా శుభ్రపరిచినట్లు, భక్తులు సౌకర్యంగా పూజలు చేసుకునేందుకు అన్ని ఏర్పాట్లు చేసినట్లు జంపన ప్రతాప్ తెలిపారు.

# రేజ్లింగ్ క్రీడాకారులకు జంపన ప్రతాప్ సన్మానం..





**బోయినపల్లి, అక్టోబర్ 19 (ప్రజా జ్యోతి):** 69వ హైదరాబాద్ స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో ఆదివారం జియాగూడలో జరిగిన అండర్%-%17 రేజ్లింగ్ పోటీల్లో న్యూ బోయినపల్లి విద్యార్థులు అద్భుత ప్రతిభ కనబరిచారు. ఈ పోటీల్లో జ్యోతి రాజ్ రజత పతకం, రాంచరణ్ ప్రణీత్ కుమార్ బ్రాంజ్ పతకాలు సాధించడం ద్వారా ప్రాంతానికి గర్వకారణంగా నిలిచారు. ఈ సందర్భంగా కంటోన్మెంట్ స్పోర్ట్స్ అసోసియేషన్ చైర్మన్ బోర్డు మాజీ ఉపాధ్యక్షులు శ్రీ జంపన ప్రతాప్ విజేతలైన విద్యార్థులను శాలువాతో సన్మానించి అభినందించారు. భవిష్యత్తులో జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో మరిన్ని పతకాలు సాధించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో రేజ్లింగ్ కోచ్ సాయిబాబా యాదవ్, దుర్గయ్య, వాసు గౌడ్, కరణ్ సింగ్, వెంకటేష్, సత్యనారాయణ, యాదగిరి, మధు, సురేష్, బచ్చన్ రాజు తదితరులు పాల్గొన్నారు.

# మెట్టుగూడలో బీజేపీ మహిళా మోర్చా తరపున ఆశా వర్కర్లకు స్వీట్లు పంపిణీ



**సికింద్రాబాద్, అక్టోబర్ 19 (ప్రజా జ్యోతి):** దీపావళి పండుగ సందర్భంగా బీజేపీ మెట్టుగూడ డివిజన్ మహిళా మోర్చా అధ్యక్షురాలు భానుమతి సుంకరి స్థానికంగా సేవలందిస్తున్న ఆశా వర్కర్లకు స్వీట్ బాక్సులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సమాజ ఆరోగ్యం కోసం నిరంతరం కష్టపడే ఆశా వర్కర్ల సేవలు ప్రశంసనీయమైనవి. పండుగ సందర్భంగా వారికి కృతజ్ఞతగా ఈ చిన్న బహుమతి అందజేస్తున్నాము అని తెలిపారు. కార్యక్రమంలో స్థానిక బీజేపీ నాయకులు, మహిళా మోర్చా సభ్యులు ఆశా వర్కర్లు పాల్గొన్నారు.

## బీసీ జేఏసీ మండల సోషల్ మీడియా ఇన్చార్జిగా బోల్ల యాదగిరి



**తలకొండపల్లి అక్టోబర్ 19 (ప్రజాజ్యోతి):** తలకొండపల్లి మండలం బిసి జేఏసీ సోషల్ మీడియా ఇన్చార్జిగా తలకొండపల్లి మండల కేంద్రానికి చెందిన బోల్ల యాదగిరినీ ఆదివారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన బీసీ జేఏసీ సమావేశంలో మండల బిసి జేఏసీ నూతన కమిటీని ఎనుకన్నారు. రాబోయే రోజుల్లో బీసీలకు న్యాయం జరిగేలా 42 శాతం రిజర్వేషన్ సాధించేలా తగిన కృషి చేస్తానని తనపై నమ్మకం ఉంచి మండల సోషల్ మీడియా ఇన్చార్జిగా నియమించిన మండల బీసీ జేఏసీ నాయకులకు యాదగిరి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక బిసి సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా వజ్రేష్ యాదవ్ జన్మదిన వేడుకలు

### గజమాలతో సత్కరించిన మూడు చింతల పల్లి కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు దోసకాయల వెంకటేష్



**శామీర్ పేట్, అక్టోబర్ 19, (ప్రజాజ్యోతి)** మేడ్చల్ ఇంచార్జ్ తోటకూర వజ్రేష్ యాదవ్ జన్మదినాన్ని పురస్కరించుకొని మూడుచింతల పల్లి మున్సిపల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు దోసకాయల వెంకటేష్, నాయకులు కార్యకర్తలతో కలిసి బోడుప్పల్ లోని నివాసంలో వజ్రేష్ యాదవ్ ను గజమాలతో సత్కరించి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మేడ్చల్ మార్కెట్ కమిటీ చైర్మన్ బొమ్మలపల్లి నర్సిములు యాదవ్,మున్సిపల్ , కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గౌనే మహేందర్ రెడ్డి, వంగా లక్ష్మా రెడ్డి ,నేమూరి విష్ణు గౌడ్, వేణు గోపాల్, భాస్వ రెడ్డి ,జెర్రిపోతుల నర్సిములు,కీసరి నర్సిములు, , మూడు చింతలపల్లి మున్సిపాలిటీ ఎస్సీ సెల్ అధ్యక్షుడు లక్ష్మణ్ , ఉద్దమర్రి గ్రామ మాజీ సర్పంచ్ పట్ట బాల్ నరసింహ, కాంగ్రెస్ పార్టీ గ్రామం అధ్యక్షుడు తుంకి వెంకటేష్,తిరిపిగళ్ల జాహింగీర్ మూడు చింతలపల్లి మున్సిపాలిటీ యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీకాంత్ గౌడ్ , దుర్గం ప్రవీణ్ యాదవ్ , తిరిపిగళ్ల శ్రీనాథ్ , మర్రి సాయి కుమార్ , హరి బాబు, బాల్ రాజ్ ,రాజు , సమీర్,ప్రజా ప్రతినిధులు నాయకులు మాజీ కాంగ్రెస్ అధ్యక్షులు నాయకులు కార్యకర్తల తధీతులు పాల్గొన్నారు.

## తిరు తుల్కంతమ్మన్ దేవాలయంలో పవర్ బోర్ సమస్య పరిష్కారం దిశగా చర్యలు



**సికింద్రాబాద్/కంటోన్మెంట్ అక్టోబర్ 19 (ప్రజా జ్యోతి):** మడ్ ఫోర్డ్ వార్డు నం. 3లోని తిరు తుల్కంతమ్మన్ దేవాలయంలో ఉన్న పవర్ బోర్ గత కొంతకాలంగా చెడిపోయి ఉండడంతో భక్తులు మంచినీటి ఎద్దడితో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఈ సమస్యను పరిష్కరించాలంటూ స్థానికులు కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీ గణేష్ ని కలిసి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే శ్రీ గణేష్ భక్తుల సమస్య పై స్పందించి, అతి త్వరలో దేవాలయంలో కొత్త పవర్ బోర్ వేయించి మంచినీటి ఎద్దడిని తీరుస్తాను అని హామీ ఇచ్చారు. స్థానికులు ఎమ్మెల్యే కి ధన్యవాదాలు తెలిపారు. కంటోన్మెంట్ బోర్డ్ ప్రాంతంలో ఎలాంటి సమస్యలున్నా తమ దృష్టికి తీసుకురావాలని ఎమ్మెల్యే శ్రీ గణేష్ ప్రజలకు తెలిపారు. అదేవిధంగా దీపావళి పండుగ జరుపుకుంటున్న ప్రజల అందరికి దీపావళి శుభాకాంక్షలు తెలియజేశారు.

# బొందల గడ్డ స్మశాన వాటికలో శుభ్రతా కార్యక్రమం నిర్వహించిన శానిటేషన్ విభాగం

### ప్రజా జ్యోతి పత్రిక ఎఫెక్ట్ స్పందించిన జిహెచ్ఎంసి డిప్యూటీ కమిషనర్



**సికింద్రాబాద్, అక్టోబర్ 19 (ప్రజా జ్యోతి):** సికింద్రాబాద్ సీతాఫల్మండి డివిజన్ పరిధిలోని బొందల గడ్డ స్మశాన వాటిక గత కొద్ది నెలలుగా చెత్తాచెదారాలు, గుంపురు చెట్లు, వాడిపోయిన పూల మాలలు, ప్లాస్టిక్ వ్యర్థాలతో నిండిపోయి స్థానిక ప్రజలకు తీవ్ర అసౌకర్యం కలిగిస్తున్న విషయం ప్రజా జ్యోతి పత్రికలో ప్రధానంగా ప్రచురితమైంది. ఈ కథనం పై వెంటనే స్పందించిన జిహెచ్ఎంసి డిప్యూటీ కమిషనర్ ఆదేశాల మేరకు శానిటేషన్ విభాగం సిబ్బంది, పరిశుద్ధ కార్మికులు భారీ స్థాయిలో శుభ్రతా కార్యక్రమం చేపట్టారు. చెత్తాచెదారాలు తొలగించడంతో పాటు, పాత చెట్లను కత్తిరించి ప్రదేశాన్ని సౌందర్యవంతంగా తీర్చిదిద్దారు. అదేవిధంగా, రాత్రి వేళల్లో వెలుతురు లేమితో అంత్యక్రియలకు వచ్చే కుటుంబ సభ్యులు ఇబ్బందులు పడుతున్న విషయం దృష్టిలో ఉంచుకొని, ఎలక్ట్రికల్ విభాగం సిబ్బంది కొత్త స్ట్రీట్ లైట్లు ఏర్పాటు చేశారు. దీనివల్ల ఇప్పుడు ఆ ప్రదేశం రాత్రి వేళల్లో కూడా సురక్షితంగా మారింది. సమాజ సేవ సమితి నాయకుడు చందర్ మాట్లాడుతూ ప్రజా జ్యోతి పత్రికలో వార్త ప్రచురించగానే జిహెచ్ఎంసి అధికారులు వెంటనే స్పందించడం ఆనందకర విషయం. ప్రజల





సమస్యలకు స్పందించి వేగంగా చర్యలు తీసుకున్న డిప్యూటీ కమిషనర్ కి మనస్ఫూర్తిగా ధన్యవాదాలు తెలుపుతున్నాం అని తెలిపారు. స్థానిక నివాసితులు కూడా ప్రజా జ్యోతి పత్రిక తీసుకున్న ప్రజా ప్రయోజన వైఖరిని ప్రశంసించారు. వారంతా, పత్రికల ద్వారా సమస్యలు బయటపడితే అధికార యంత్రాంగం సత్వర చర్యలు తీసుకుంటుంది. ఈ విధంగా ప్రజా జ్యోతి చేసిన కృషి అభినందనీయం అని అభిప్రాయపడ్డారు. స్మశాన వాటిక పరిశుభ్రతతో పాటు సౌకర్యాలు మెరుగుపడటంతో స్థానికులు సంతోషం వ్యక్తం చేశారు.

# రోడ్డు ప్రమాదాల నివారణకు సిపిఎం ముందడుగు

- ప్రమాదంగా పొంచి ఉన్న చెట్ల కొమ్మల తొలగింపు
- అధికారులకు వినతులు ఇచ్చిన పట్టించుకోని వైనం
- సిపిఎం మండల కమిటీ సభ్యులు దంతుక పెద్దయ్య
- గ్రామ కార్యదర్శి బర్ల మల్లేష్



**యాచారం, అక్టోబర్ 19 (ప్రజాజ్యోతి):** రహదారిలో మూల మలుపుల వద్ద ఇరువైపులా ప్రయాణికుల, వాహనాల పట్ల పెను ప్రమాదంగా పొంచి ఉన్న చెట్ల కొమ్మలను తొలగించాలని అధికారులకు ఎన్నిసార్లు విన్నవించిన చెట్ల కొమ్మల తొలగింపును పట్టించుకోకపోవడం వల్లే కొమ్మల తొలగింపు చేపడుతున్నామని సిపిఎం నాయకులు అన్నారు. నానక్ నగర్ రోడ్డులో ఏపుగా పెరిగిన చెట్ల కొమ్మలతో ప్రమాదాలను నియంత్రించే దిశలో సిపిఎం పార్టీ ఓ ముందడుగు వేసింది. ప్రయాణికులకు, వాహనాలకు ప్రమాదం కలిగించేవిగా ఉండడంతో చెట్ల కొమ్మల తొలగింపుకు సిపిఎం ఆధ్వర్యంలో ఆ నాయకులు చర్యలు చేపట్టారు. నానక్ నగర్ రోడ్డులో మూలమలుపుల వద్ద చెట్ల కొమ్మలు ఏపుగా, దట్టంగా పెరగడంతో క్రమంగా ప్రమాదాలు పెరుగుతున్నాయన్నారు. ప్రమాదాలకు నిలయాలుగా మారిన మూలమలుపుల వద్ద చెట్ల కొమ్మలను తొలగింప చేశారు. ఇదివరకు పంచాయతీ కార్యదర్శి, ఎంపీడీవో, ఎమ్మెల్యేకు చెట్ల కొమ్మల తొలగింపులో చర్యలు తీసుకోవాలని విన్నవించినా ఫలితం లేదని నాయకులు అన్నారు. ప్రయాణికులకు, వాహనాలకు ప్రమాదం జరగకుండా ఉండేందుకే చెట్ల కొమ్మలను తొలగించామని అన్నారు. మూల మలుపుల వద్ద ప్రమాద సూచికలు ఏర్పాటు చేయాలన్నారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్, సిపిఎం మండల కమిటీ సభ్యులు దంతుక పెద్దయ్య, గ్రామ కార్యదర్శి బర్ల మల్లేష్, నాయకులు కృష్ణ, రమేష్, రాములు తదితరులు ఉన్నారు.



## సీఎంఆర్ఎఫ్‌తోనే పేదలకు ఎంతో మేలు

### - వెల్జాల్ మాజీ ఎంపీటీసి జి.శ్రీనివాసమూర్తి

రంగారెడ్డి జిల్లా తలకొండపల్లి మండల పరిధిలోని వెల్జాల్ గ్రామానికి చెందిన కటికల కృష్ణయ్య ఇటీవల బైక్ యాక్సిడెంట్లో కాలు ప్యాక్చర్ అవ్వటం జరిగింది. చికిత్సా నిమిత్తం ప్రవేట్ హాస్పిటల్లో అడ్మిట్ అయ్యారు. చికిత్స పొంది హాస్పిటల్ బిల్స్ సహాయంతో సీఎంఆర్ఎఫ్‌కు స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులకు ఇవ్వడంతో వారు స్థానిక శాసనసభ సభ్యులు కసిరెడ్డి నారాయణరెడ్డికి సమాచారం ఇచ్చారు. ఎమ్మెల్యే ఆదేశాల మేరకు స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులు లబ్ధిదారుడు కటికల కృష్ణయ్యకు మంజూరు అయినా 25వేల రూపాయల సీఎంఆర్ఎఫ్ చెక్కను అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ డైరెక్టర్ చెర్ల వెంకట్ రెడ్డి,మాజీ ఎంపీటీసి ఎం. అంబాజీ,మాజీ ఉపసర్పంచ్ అజీజ్,మండల కాంగ్రెస్ మైనార్టీ సెల్ అధ్యక్షులు ఎం. డి. ఆరీఫ్,యువజన మాజీ కాంగ్రెస్ అధ్యక్షులు జి జనార్దన్ రెడ్డి,నాయకులు వద్దే. రాజు,చింతకాయల లక్ష్మణ్,పులిజాల విష్ణు,పి మహేందర్ తదితరులు పాల్గొన్నారు.



# మున్నూరు కాపు సంఘం దాతృత్వం

### - పేద విద్యార్థులకు ఆర్థిక సహాయం



**సికింద్రాబాద్, అక్టోబర్ 19 (ప్రజా జ్యోతి):** సికింద్రాబాద్ అసెంబ్లీ నియోజకవర్గ మున్నూరు కాపు సంఘం ఆధ్వర్యంలో పేద విద్యార్థుల చదువు కొనసాగింపుకై ఆర్థిక సహాయ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సంఘం అధ్యక్షులు లింగిశెట్టి హనుమంతరావు, కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు. కుటుంబంలో ఒకరు చదువుకుంటే ఆ కుటుంబంతో పాటు కులం కూడా ఎదుగుతుంది" అని మున్నూరు కాపు మహాసభ మాజీ అధ్యక్షులు, ట్రస్టీ గంప చంద్రమోహన్ ఉద్బోధించారు. దాతృత్వంతో ముందుకు వచ్చిన అదం విజయ్ ప్రతిభావంతులైన ఆర్థికంగా వెనుకబడిన విద్యార్థులకు ప్రతిభా పురస్కారాలు, ఆర్థిక సహాయం అందజేశారు. ఈ సందర్భంగా బండారి అనూష, కాముని కనిష్క, భూషణం త్రిష్ట, పల్లె తనిష్క్, సామల జోష్ణ, అనే విద్యార్థుల కు ఆర్థిక సహాయం అందజేశారు . పేద విద్యార్థులకు చదువు కొనసాగించేందుకు చేయూతనిచ్చే ఈ కార్యక్రమం మున్నూరు కాపు సంఘం సామాజిక బాధ్యతకు నిదర్శనంగా నిలిచిందని పాల్గొన్నవారు అభిప్రాయపడ్డారు. చదువు సంస్కారాన్ని తెస్తుంది, సమాజాన్ని మార్చే శక్తితో ముందుకొస్తుంది" అనే నినాదంతో మున్నూరు కాపు సంఘం చేపడుతున్న సాంఘిక, విద్యా సంక్షేమ కార్యక్రమాలు ప్రశంసనీయం అని స్థానికులు అభినందించారు.

# ఎంసీ పల్లి నూతన తహశీల్దార్ గా సుచరితా నియామకం

### గతంలో పనిచేసిన నరసింహారెడ్డి కలెక్టరేటు బదిలీ



**శామీర్ పేట్, అక్టోబర్ 19, (ప్రజాజ్యోతి)** మూడుచింతల పల్లి మండల తాహశీల్దార్ గా పనిచేసిన వెంకటనరసింహారెడ్డి మేడ్చల్ జిల్లా కలెక్టరేట్లోని సి సెక్షన్ కు బదిలీ అయ్యారు. ఈ మేరకు శనివారం జిల్లా కలెక్టర్ ఉత్తర్వులను జారీ చేసినట్లు సమాచారం. కాగా గతంలో వెంకటనరసింహారెడ్డి శామీర్పేట మండల రెవెన్యూ డిప్యూటీ తహశీల్దార్గా పని చేసి ప్రమోషన్ పై బదిలీ అయి మూడుచింతలపల్లి తహశీల్దార్ గా నియమితులై పనిచేశారు. దాదాపు ఏడాదిన్నర పాటు వెంకటనరసింహారెడ్డి మూడుచింతపల్లి మండల తహశీల్దార్ గా పనిచేసి శనివారం జిల్లా కలెక్టరేట్ కు బదిలీ అయ్యారు. కాగా ఆయన స్థానంలో కొత్తగా కాప్రా మండలం లో పని చేసిన టీ. సుచరితా డిప్యుటీషన్ పై మూడుచింతలపల్లి మండలానికి మహిళా తహశీల్దార్ గా రానున్నారు.

# చేవెళ్ళలో ఘనంగా ఆర్ఎస్ఎస్ శతాబ్ది ఉత్సవాలు

### - వ్యక్తి నిర్మాణం సమాజ మార్పు లక్ష్యం
### - తెలంగాణ ప్రాంత కార్యకారిణి సదస్యులు డా. అన్నదాన సుబ్రహ్మణ్యం





**చేవెళ్ల అక్టోబర్ 19(ప్రజా జ్యోతి):** వ్యక్తి నిర్మాణం, సమాజ మార్పే రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ (ఆర్ఎస్ఎస్) లక్ష్యం అని డా. అన్నదాన సుబ్రహ్మణ్యం అన్నారు. ఆర్ఎస్ఎస్ శతాబ్ది ఉత్సవాలు ఆదివారం చేవెళ్ళ లో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పదసంచలన్ కార్యక్రమం నిర్వహించారు. చేవెళ్ల గ్రామ రచ్చబండ హనుమాన్ దేవాలయం దగ్గర ప్రారంభమై పురవీధులు గుండా రహదారిపై సాగి కొండా విశ్వేశ్వర్ రెడ్డి గ్రౌండ్ వద్దకు చేరుకుంది. అనంతరం మైదానంలో నిర్వహించిన సార్వజనికోత్సవం ( సభ )లో ప్రధానవక్త గా తెలంగాణ ప్రాంత కార్యకారిణి సదస్యులు డా. అన్నదానం సుబ్రహ్మణ్యం హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... దేశ నిర్మాణం చేయడమే ఆర్ఎస్ఎస్ లక్ష్యం అని తెలిపారు. 1925 లో ప్రారంభమై నేడు దేశవ్యాప్తంగా విస్తరిత శాఖలతో విభిన్న రంగాలలో దేశభక్తి పూరిత, హిందుత్వ ఆధార సంస్థలతో ప్రపంచంలోని అనేక దేశాలలో పని చేస్తుందని తెలిపారు. హిందువులలో ఐక్యతను శాఖ ఆధారంగా సంఘం పెంపొందిస్తామని పేర్కొన్నారు. హిందుత్వం జీవన విధానం, విశ్వశాంతికి ఆధారం ప్రపంచంలోని వివిధ మతాలను సమన్వయం పరిచే సనాతన జీవన విలువలు హిందుత్వంలో ఉన్నాయని వివరించారు. దేశ అభివృద్ధి కొరకు హిందువులు పంచ పరివర్తన కోసం పాటుపడాలని సూచించారు. ఆర్ఎస్ఎస్ జన్మ శతాబ్దిలో భాగంగా రాబోయే రోజుల్లో ఇంటింటికి జాగరణ చేపట్టబోతుందని తెలిపారు. దేశ అభివృద్ధి కొరకు పంచ పరివర్తన విషయాలైన సామాజిక సమరసత, కుటుంబ ప్రబోధన్, పర్యావరణం, స్వదేశీ – స్వాభిమానం, పౌర విధుల ఆధారంగా స్వయంసేవకులు సంఘ కార్యాన్ని ముందుకు తీసుకు వెళ్లాలని పిలుపునిచ్చారు. దేశం కోసం, ధర్మం కోసం కంకణ బద్ధులై పని చేస్తూ భారత దేశాన్ని విశ్వగురువుగా నిలబెట్టేలా ప్రతీ ఒక్కరూ తమ వంతు కృషి చేయాలనే భావన అందరిలో కలిగించాలని, కలసి పని చేసి ఉదారతను చాటుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీ కొండ విశ్వేశ్వర్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే కేఎస్ రత్నం, చేవెళ్ల ఆర్ఎస్ఎస్ ఖండా సంఘచాలక్ బిల్లపాటి కృష్ణారెడ్డి, చిరుమని మైపాల్ రెడ్డి, సంబ మల్లేష్, కిచ్చన్నగారి వెంకట్ రెడ్డి, మద్దెల సురేందర్, వడ్డే సాయిరాం, డాక్టర్ మల్గారి వైభవరెడ్డి, అత్తెల్లి అనంతరెడ్డి, దేవర పాండురంగారెడ్డి, చిలుకూరి శ్రీనివాస్, స్వయం సేవకులు పాల్గొన్నారు.

# కరెంట్ తీగలు తగిలి వ్యక్తి మృత్తి

### - చేవెళ్ల మండలం బస్తేపూర్ గ్రామంలో ఘటన



**చేవెళ్ల అక్టోబర్ 19(ప్రజా జ్యోతి):** బస్తేపూర్ గ్రామంలో బొల్లెరో వాహనంపై కవర్ కప్పుతుండగా కరెంటు తీగలు తగిలి క్లినర్ మృతి చెందిన ఘటన ఆదివారం చేవెళ్ల పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగింది. స్థానిక పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం వికారాబాద్ జిల్లా నవాబ్ పేట్ మండలం పులుసు మామిడి గ్రామానికి చెందిన మహమ్మద్ జహంగీర్ తండ్రి యూసఫ్ 26, చేవెళ్ల టౌన్ కు చెందిన మహమ్మద్ జహంగీర్ తండ్రి హైమత్ ఆలీ బొలెరో వాహనం నెం. %ు+07ఎ% 6414 లో క్లినర్ గా పనిచేస్తున్నాడు. కోతిమీరు బిజినెస్ చేస్తున్నా ఓనర్ మహమ్మద్ జహంగీర్ బస్తేపూర్ గ్రామంకు చెందిన అమ్మా రెడ్డి పొలంలో కోతిమీర కత్తిరించి బాక్స్ లో లోడ్ చేసిన అనంతరం బొలెరో టాప్ పై కవర్ కప్పుతుండగా పైన ఉన్న కరెంటు తీగలకు క్లినర్ జహంగీర్ చేతులు తగిలి షాక్కు కొట్టింది. ఇది గమనించిన డ్రైవర్ జాంగిర్ బాధితున్ని చేవెళ్ల మున్సిపల్ కేంద్రంలోని ప్రభుత్వం ఆసుపత్రికి తరలించారు. డ్యూటీ డాక్టర్ పరీక్షలు నిర్వహించగా అప్పటికే మృతి చెందారని నిర్ధారించారు. విషయంపై జహంగీర్ తండ్రి యూసుఫ్ ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేశారు.

# తక్కువ యాంటీబయాటిక్ కోర్సులతో చికిత్స చేయవచ్చు

### - కన్సల్టెంట్ నియోనాటాలజిస్ట్ డాక్టర్ సాయికిరణ్



**ఖైరతాబాద్, అక్టోబర్ 18(ప్రజాజ్యోతి) :** ఫెర్నాండెజ్ హాస్పిటల్ కన్సల్టెంట్ నియోనాటాలజిస్ట్ డాక్టర్ సాయికిరణ్ సహా భారతీయ నియోనాటాలజిస్టుల బృందం (నవజాత శిశు వైద్య నిపుణులు) యుకె ఆధారిత జర్నల్ లాన్సెట్ క్లినికల్ మెడిసిన్‌లో ఒక ముఖ్యమైన అధ్యయనాన్ని ప్రచురించిందని తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇది ప్రమాదకరమైన నవజాత శిశువుల ఇన్ఫెక్షన్లకు తక్కువ యాంటీబయాటిక్ కోర్సులతోనే సాంప్రదాయ దీర్ఘకాల కోర్సుల వలె ప్రభావవంతమైన చికిత్సను అందించవచ్చని చూపిస్తుందన్నారు. యాంటీబయాటిక్స్ ప్రాణాలను కాపాడుతాయి., కానీ వాటిని తరచుగా వాడటం లేదా చాలా కాలం ఉపయోగించడం వల్ల యాంటీబయాటిక్ నిరోధకత (రెసిస్టాన్స్ ) ఏర్పడుతుంది. ఈ పరిణామంతో ఇన్ఫెక్షన్లకు చికిత్స చేయడం కష్టతరం అవుతుంది. అంతేకాకుండా ప్రమాదకర స్థితిలో నవజాత శిశువులను దుష్ప్రభావాలతో, ఎక్కువ కాలం ఆసుపత్రిలో ఉండటం, అధిక ఖర్చుల భారిన పడేలా చేస్తుంది. ఇలాంటి పరిస్థితుల్లో అనారోగ్యంతో ఉన్న నవజాత శిశువులు పెద్ద పిల్లలు–పెద్దల కంటే ఎక్కువగా అధిక కాలం యాంటీబయాటిక్‌లను తీసుకోవాల్సి వస్తుంది. అయితే చాలా సందర్భాలలో తక్కువ యాంటీబయాటిక్ కోర్సులు సరిపోతాయని వైద్యులు చాలా కాలంగా భావిస్తున్నారు, కానీ ఇప్పటి వరకు దీనికి బలమైన, విశ్వసనీయమైన ఆధారాలు చాలా పరిమితంగా ఉన్నాయన్నారు. ఈ అధ్యయనం సమయంలో.., తీవ్రమైన నవజాత శిశువుల ఇన్ఫెక్షన్ల కోసం వివిధ యాంటీబయాటిక్ వ్యవధిని పోల్చిన డేటాను పరిశోధకులు క్రమపద్ధతిలో సమీక్షించారు, గణాంకాల పరంగా కలిపారు. "బయోమార్కర్స్" పై ఆధారపడిన వ్యూహాలను కూడా పరిశోధకులు అధ్యయనం చేశారు. ఇది వైద్యులు ఇన్ఫెక్షన్ తగ్గుతోందో లేదో చూడటానికి, యాంటీబయాటిక్ కోర్సును ఆపేయవచ్చా అని నిర్ణయించుకోవడానికి సహాయపడుతుంది. ఇందులో భాగంగా కొన్ని రక్త పరీక్షలు ఇన్ఫెక్షన్ ఉనికిని సూచిస్తాయన్నారు.

# మంత్రి వివేక్ కు దీపావళి శుభాకాంక్షలు తెలిపిన మద్దెల శ్రీనివాస్



**చేవెళ్ల అక్టోబర్ 19(ప్రజా జ్యోతి):** తెలంగాణ రాష్ట్ర కార్మిక గనుల శాఖామంత్రి వివేక్ వెంకట స్వామిని చేవెళ్ల యూత్ కాంగ్రెస్ మండల మాజీ అధ్యక్షుడు మద్దెల శ్రీనివాస్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జగన్ గౌడ్ సమతా సైనిక రాష్ట్ర అధ్యక్షులు మాల రవీందర్ బౌద్ధ నాగ రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు మాచన్పల్లి రామస్వామి మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించారు. అనంతరం మంత్రికి దీపావళి శుభాకాంక్షలు తెలియజేశారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ గెలుపే లక్ష్యంగా కృషి చేయాలని మంత్రి వివేక్ వెంకటస్వామి సూచించారని తెలిపారు.

## పారిశుద్ధ్య కార్మికులకు మిఠాయిలు పంపిణీ చేసిన డిప్యూటీ మేయర్

**- గ్రేటర్ ప్రజలకు దీపావళి శుభాకాంక్షలు తెలిపిన డిప్యూటీ మేయర్ శ్రీలతా రెడ్డి**



**సికింద్రాబాద్, అక్టోబర్ 19:** గ్రేటర్ హైదరాబాద్ నగర డిప్యూటీ మేయర్ మోతే శ్రీలత శోభన్ రెడ్డి , టిటియుసి రాష్ట్ర అధ్యక్షులు మోతే శోభన్ రెడ్డి తో కలిసి తార్నాకలోని తన నివాసంలో పారిశుద్ధ్య కార్మికులకు దీపావళి సందర్భంగా మిఠాయిలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా డిప్యూటీ మేయర్ మాట్లాడుతూ నగరాన్ని పరిశుభ్రంగా ఉంచడంలో పారిశుద్ధ్య కార్మికులు చూపిస్తున్న నిబద్ధతకు మన అందరము వారి ని గౌరవించాలి . వారి సేవలు దీపావళి దీపాల్లా వెలుగులు నింపాలని పేర్కొన్నారు. కార్మికులు పట్టుదలతో శుభ్రత పనుల్లో ముందుండటాన్ని ప్రశంసిస్తూ, అందరికి దీపావళి శుభాకాంక్షలు తెలియజేశారు.

## చిన్నారికి పామెన భీమ్ భరత్ ఆశీర్వాదం



**మొయినాబాద్, అక్టోబర్ 19(ప్రజా జ్యోతి)** మండల పరిధిలోని నక్కలపల్లి గ్రామంలో రాష్ట్ర అధికార ప్రతినిధి గౌరీ సతీష్ స్వగృహంలో ఓ విందులో చేవెళ్ల నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జీ పామెన భీమ్ భరత్ హాజరై చిన్నారిని ఆశీర్వదించి సాంప్రదాయ కుటుంబ సభ్యులకు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బంధుమిత్రులు గ్రామస్తులు భారీ సంఖ్యలో పాల్గొని ఆనందాన్ని పంచుకున్నారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు మానయ్య, ఉపాధ్యక్షులు రవీందర్ రెడ్డి , మార్కెట్ కమిటీ డైరెక్టర్ బాలకృష్ణారెడ్డి, కేబుల్ రాజు , కరణ్ ,గణేష్ , రాజు గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## సి సి ఎస్ కానిస్టేబుల్ ప్రమోద్ కు హయత్ నగర్ పోలీసుల ఘన నివాళులు



**అబ్దుల్లాపూర్ మెట్టు అక్టోబర్ 19 (ప్రజాజ్యోతి)** నిజామాబాద్ లో విధుల్లో దొంగ చేతిలో ప్రాణాలు కోల్పోయిన సిసిఎస్ కానిస్టేబుల్ ప్రమోద్ కు హయత్ నగర్ పోలీస్ స్టేషన్ లో ఎస్సై అరుణ్ కుమార్, పోలీస్ స్టేషన్ సిబ్బంది ప్రమోద్ చిత్రపటం ముందు కొవ్వొత్తులు వెలిగించి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎస్సై అరుణ్ కుమార్ మాట్లాడుతూ నిజామాబాద్ హస్మీ కాలనీకి చెందిన రియాజ్ అనే దొంగ బైకును దొంగతనం చేయగా సిసిఎస్ కానిస్టేబుల్ ప్రమోద్ అతడిని పట్టుకొని బైక్ పై పోలీస్ స్టేషన్ కు తీసుకు వెళ్తున్న క్రమంలో రియాజ్ విధుల్లో ఉన్న కానిస్టేబుల్ ను కత్తితో పొడిచి హత్య చేయడం బాధాకరం అన్నారు. విధి నిర్వహణలో ప్రాణాలు కోల్పోయిన అతని ఆత్మకు శాంతి చేకూరాలని,వారి కుటుంబ సభ్యులకు తమ ప్రగాఢ సానుభూతిని తెలుపుతున్నానన్నారు. విధి నిర్వహణలో ఉన్న కానిస్టేబుల్ ను హత్య చేసిన నిందితుడిని చట్టం విడిచి పెట్టే ప్రసక్తే ఉండదన్ని భవిష్యత్తులో ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా నిందితుడు రియాజ్ ను కఠినంగా శిక్షిస్తుందన్నారు. హయత్ నగర్ పోలీస్ స్టేషన్ హెడ్ కానిస్టేబుల్ ప్రభాకర్ రెడ్డి, కానిస్టేబుల్ జీవన్, ఉమెన్స్ కానిస్టేబుల్ మాధురి సిబ్బంది పాల్గొన్నారు.

# మానసిక, శారీరక ఉల్లాసానికి దోహదపడేవి క్రీడలు

**-మల్కీజుగూడలో నియోజకవర్గ వాలీబాల్ టోర్నమెంట్**



**యాచారం, అక్టోబర్ 19 (ప్రజాజ్యోతి):** శారీరక దేహదారుఢ్యాన్ని, మానసికోల్లాసాన్ని కలిగించడంలో ఉపయుక్తంగా ఉండేవి క్రీడలు అని టోర్నమెంట్ నిర్వాహకులు అన్నారు. మల్కీజుగూడలో గత నాలుగు రోజులుగా నియోజకవర్గ వాలీబాల్ టోర్నమెంటు నిర్వహించారు. హెూరా హెూరీగా, రసవత్తరంగా జరిగిన టోర్నమెంటులో ఆయా జట్లు తలపడగా చింతపట్ల గ్రామానికి చెందిన జట్టు ప్రథమ స్థానంలో నిలవగా, పీసీ తండా జట్టు ద్వితీయ స్థానంలో నిలిచాయి. గెలుపొందిన జట్లకుమొదటి బహుమతిగా మాజీ ఉపసర్పంచ్ లింగారెడ్డి రూ. 20,016లు, రెండవ బహుమతి మాజీ ఎంపీటీసీ దేరంగుల శారద శంకర్ రూ. 10,016లను స్పాన్సర్ చేసిన బహుమతులను అందజేశారు. పాల్గొన్న బూడిద రామ్ రెడ్డి ఇతరులు మాట్లాడారు. ప్రధానంగా యువత చదువుల్లోనూ రాణిస్తూనే క్రీడల పట్ల మక్కువ ఎక్కువ పెంచుకోవాలన్నారు. యువత చెడు అలవాట్లకు దూరంగా ఉంటూనే సమాజ చైతన్యం కలిగించే కార్యక్రమాలు నిర్వహించాలని కోరారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ మల్లేష్, బోడ అబ్బయ్య, గౌరవరం వెంకటరెడ్డి, వరికుప్పల సుధాకర్, గుండెల్లి రాజశేఖర్, భీమగ్రని, శంకర్, గడల జంగయ్య రాఘవేందర్ మహేష్, నిర్వాహకులు మధు సతీష్ గౌతమ్ సిద్దు గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

# అన్నదాన ప్రభువే శరణమయ్యప్ప

**- నంద్యాల జిల్లాకు చేరుకున్న అయ్యప్ప స్వాముల పాదయాత్ర**

**- స్వాములకు బిక్ష ఏర్పాటు చేసిన గౌండ్ల మహేశ్వరి వెంకటేష్ గౌడ్, శాలిని లక్ష్మీ నరసింహ గౌడ్ అనసూయ**



**చేవెళ్ల అక్టోబర్ 19(ప్రజా జ్యోతి):** నలభై ఐదు రోజులు ఎంతో భక్తి శ్రద్ధలతో, నియమ నిష్టలతో అయ్యప్ప మాలలు ధరించిన అయ్యప్ప స్వాములకు అన్నదానం చేయడం అదృష్టంగా భావిస్తున్నామని గౌండ్ల మహేశ్వరి వెంకటేష్ గౌడ్ శాలిని లక్ష్మీ నరసింహ గౌడ్ అనసూయ అన్నారు. శబరిమల అయ్యప్ప స్వామి మహా పాదయాత్ర పలుగుట్ట ఆంజనేయస్వామి దేవస్థానం నుండి శబరిమల అయ్యప్ప స్వామి సన్నిధి వరకు శ్రీనివాసులు గురుస్వామి ఆధ్వర్యంలో చేపట్టిన పాదయాత్ర 8వ రోజు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం నంద్యాల జిల్లా మిడుతూరు మండల కేంద్రానికి చేరుకున్నారు. ఈ సందర్భంగా చేవెళ్ల మండలం కందవాడ గ్రామానికి చెందిన గౌండ్ల మహేశ్వరి వెంకటేష్ గౌడ్ శాలిని లక్ష్మీ నరసింహ గౌడ్ అనసూయ అయ్యప్ప స్వాముల వద్దకు వచ్చి అయ్యప్ప స్వాముల యోగక్షేమాలు తెలుసుకొని బిక్ష కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా అయ్యప్ప స్వాములు మాట్లాడుతూ.. బిక్ష కార్యక్రమం ఏర్పాటు చేసిన స్వాములకు అయ్యప్ప స్వామి ఆశీస్సులు ఎల్లవేళలా ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కందవాడ వెంకటేష్ గురుస్వామి, ఊరెళ్ళ రాంప్రసాద్ గురుస్వామి, లక్ష్మణ్ సెట్ గురుస్వామి, దోసాడా సాయినాథ్ స్వామి కడుమూరు అరుణ్ స్వామి చేవెళ్ల గురురాజు స్వామి మల్లేష్ గురుస్వామి నారాయణదాసు విజయ స్వామి తదితరులు పాల్గొన్నారు.

# ఆగి ఉన్న లారీని వెనుక వైపు నుండి డీసీఎం ఢీకొని వ్యక్తి దుర్మరణం

**అబ్దుల్లాపూర్ మెట్టు అక్టోబర్ 19 (ప్రజాజ్యోతి)**
ఓ ఆర్ ఆర్ పై ఆగి ఉన్న లారీని వెనుక వైపు నుండి డీసీఎం వాహనం ఢీకొనడంతో ఓ వ్యక్తి దుర్మరణం పాలైన సంఘటన అబ్దుల్లాపూర్మెట్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. ఎస్సై పి. మాధవరావు తెలిపిన వివరాల ప్రకారం ఎల్బీనగర్ లోని దుర్గా ఫైర్ వర్క్స్ దుకాణంలో చిత్తలూరి గణేష్(23) గత నాలుగు నెలలుగా కార్మికుడిగా పనిచేస్తున్నాడు. గత శనివారం డీసీఎం వాహనం( ఏపీ29 టి ఏ 0612) వాహనంలో బాణాసంచా లోడ్ చేసి ఎల్బీనగర్ నుండి ఘట్కేసర్ వైపు బాణాసంచ రోడ్డును దిగుమతి చేయడానికి డీసీఎం డ్రైవర్ రమేష్ తో పాటు వెళ్ళాడు. గణేష్ డీసీఎం క్యాబిన్ లో కూర్చోగా వల్లపు సతీష్, దేశ గాని సందీప్, గంట మహేష్ అనే మరికొందరు కార్మికులు వెనుక కూర్చున్నారు. బాణాసంచా లోడ్ దిగుమతి అయిన తర్వాత వారు ఎగ్జిట్ నెంబర్ 10 వద్ద ఓఆర్ఆర్ లోకి ప్రవేశించారు. మహేశ్వరం వద్ద ఉన్న మరో బాణాసంచా గోదాం వద్దకు వెళ్లడానికి బయలుదేరగా ఆదివారం తెల్లవారుజామున 3:30 గంటల సమయంలో ఓ ఆర్ ఆర్ స్టోన్ నెంబర్ 94/400 వద్దకు చేరుకోగా అక్కడే మరో లారీ( కే ఏ 01 ఏ ఎం 6869) డ్రైవర్ రోడ్డు ప్రక్కన ఆపిన తన లారీకి ఎటువంటి సూచిక లైట్లు ఆన్ చేయకపోవడంతో వెనుక వైపు నుండి వచ్చిన డీసీఎం డ్రైవర్ కు ముందు లారీ ఉన్న విషయాన్ని గమనించక వెనుక వైపు నుండి లారీని ఢీకొట్టాడు. క్యాబిన్లో ఉన్న గణేష్ తలకు గాయాలతో రక్తస్రావం జరిగి ఘటనా స్థలంలోనే మృతి చెందాడు. సందీప్, సతీష్ లకు గాయాలయ్యాయి. గణేష్ మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఉస్మానియా ఆసుపత్రి మార్చురీకి తరలించి అబ్దుల్లాపూర్ మెట్టు ఇన్స్పెక్టర్ వై అశోక్ రెడ్డి పర్యవేక్షణ లో దర్యాప్తు చేపడుతున్నట్లు ఎస్సై పి. మాధవరావు తెలిపారు.

# మెట్టుగూడ డివిజన్‌లో డ్రైనేజీ సమస్య పరిష్కారానికి కొత్త మాన్యువల్ పైపులు ఏర్పాటు

**-కార్పొరేటర్ రాసరి సునీత**



**సికింద్రాబాద్, అక్టోబర్ 19 (ప్రజా జ్యోతి):** మెట్టుగూడ డివిజన్‌లోని చిలకలగూడ రోడ్‌లో గత కొంత కాలంగా డ్రైనేజీ వ్యవస్థలో సమస్యలు ఏర్పడి ప్రజలు ఇబ్బంది ఏర్పడింది . ఈ సమస్య పై కార్పొరేటర్ రాసురి సునీత స్పందించి పాత నీటి లైన్లు తరచుగా అడ్డంకి ఏర్పడి ప్రజలకు ఇబ్బందులు కలిగిస్తున్నాయి గుర్తించారు . ఈ సమస్యను పరిష్కరించడానికి పాత మాన్హోల్‌లను తొలగించి కొత్త మ్యానువలను ఏర్పాటు చేసే దిశగా పనులను ప్రారంభించారు. ఈ పనుల ను కార్పొరేటర్ రసూరి సునీత స్వయంగా పర్యవేక్షిస్తూ, ప్రజలకు అసౌకర్యం కలగకుండా త్వరగా పనులు పూర్తి చేసే విధంగా చర్యలు తీసుకోవాలని అధికారులకు ఆదేశించారు . ఈ రోడ్డు లో పనులు జరుగుతున్న సందర్భంలో ప్రజలకి ఏలాంటి ప్రమాదాలు జరగకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని అధికారులను కోరిన రాసురి సునీత.

# ముచ్చటగా మూడుసార్లు గెలిచిన రోడ్ల పరిస్థితి అధ్వానం

**- గుంతల రోడ్లను బాగు చేయండి సారు**

**- నియోజకవర్గ అభివృద్ధిపై ఎమ్మెల్యే కాలే యాదయ్యకు చిత్తశుద్ధి లేదు.**

**- గుంతల రోడ్లతో ఇబ్బందులు పడుతున్నామన్నా పలు గ్రామాల ప్రజలు.**

**- మేడిపల్లి - చిల్కూర్ వరకు 200 మందితో పాదయాత్ర.**

**- వెంకటేశ్వరస్వామికి వినతి పత్రం అందజేసి వేడుకోలు.**

**- పలుమార్లు పిర్యాదు చేసిన పట్టించుకొని అధికారులు, ప్రజాప్రతినిధులు**








**మొయినాబాద్ , అక్టోబర్ 19(ప్రజా జ్యోతి):** గుంతలమయమైన రోడ్లపై ప్రయాణాలు నరకప్రాయంగా మారాయని మొయినాబాద్ మండల పరిధిలోని ప్రలు గ్రామాల ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మొయినాబాద్ మండలంలోని మేడిపల్లి, వీరన్నపేట, చిన్నమంగళారం, ఎల్కగూడ, రెడ్డిపల్లి, మోత్కుపల్లి, చందానగర్ గ్రామాలకు వెళ్లే రోడ్లు గుంతలమయంగా మారాయి. పలుమార్లు ప్రజాప్రతినిదులు, అధికారులకు గ్రామస్తులు రోడ్లు బాగుచేయాలని విన్నవించుకున్న ఫలితం లేకుండా పోయింది. దీంతో గ్రామస్తులు ఎవరూ పట్టంచుకోకపోయిన దేవుడే దిక్కు అని నమ్మిన ప్రజలు బట్టు రాజమల్లేష్ ఆధ్వర్యంలో పలు గ్రామాలకు చెందిన ప్రజలు పెద్ద సంఖ్యలో మేడిపల్లి నుండి చిల్కూర్ బాలాజీ దేవాలయం వరకు పాదయాత్ర నిర్వహించారు. దేవాలయంలో వెంకటేశ్వరస్వామికి వినతి పత్రం అందించి రోడ్లు బాగుపడేలా చూడాలని మొక్కుకున్నారు. ఈ సందర్భంగా బట్టు రాజ మల్లేష్ మాట్లాడుతూ...గుంతలమయమైన రోడ్లపై వాహనదారులు ప్రయాణాలు సాగిస్తూ ప్రమాధాల భారీన పడుతున్నారన్నారు. ప్రతి రోజు ప్రమాధాలు జరుగుతున్న అధికారులు, ప్రజాప్రతినిదులు చూసిచూడనట్లు వదిలేస్తున్నారని ఆరోపించారు. పలుమార్లు అధికారులకు, ప్రజాప్రతినిధులకు ఫిర్యాదు చేసిన పట్టించుకోవడం లేదని దీంతో ఏ దిక్కులేని వారికి దేవుడే దిక్కు అని మా సమస్యలను చిల్కూరు బాలాజీ వెంకటేశ్వరస్వామికి విన్నవించుకున్నామని తెలిపారు. స్థానిక ఎమ్మెల్యే కాలె యాదయ్య అభివృద్ధి పేరుతో నిరంతరం పార్టీలు మారుతున్నారని కుటుంబ అభివృద్ధే తప్ప.. నియోజకవర్గం అభివృద్ధి గాలికి వదిలేశారని ఆరోపించారు. ఎమ్మెల్యే కాలె యాదయ్యకు వెంకటేశ్వరస్వామి కనువిప్పు కలుగజేసి రోడ్లు మరమ్మత్తులు, నూతన రోడ్లు వేసే విదంగా చూడాలని వెంకటేశ్వరస్వామిని కోరారు. అదేవిదంగా మెరుగైన ఆర్టీసీ సదుపాయం కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల ప్రజలు పాల్గొన్నారు.

# పదేళ్ల తర్వాత రేషన్ కార్డు మంజూరు ఆనందం వ్యక్తం చేస్తున్న ప్రజలు

## పేద ప్రజలకు న్యాయం చేస్తోన్న కాంగ్రెస్ ప్రభుత్వం

## 9 ఏండ్ల తర్వాత బియ్యం తీసుంటున్న కావాలి మోహన్



**మోమిన్‌పేట్ అక్టోబర్ 19(ప్రజా జ్యోతి )** పెళ్లి జరిగి కుటుంబంగా ఉన్నప్పటికీ తొమ్మిది సంవత్సరాలుగా రేషన్ కార్డు రాక ఇంతకాలం ఎదురుచూసిన ఒక కుటుంబానికి ఎట్టకేలకు కాంగ్రెస్ ప్రభుత్వం రేషన్ కార్డు మంజూరు చేసింది. వికారాబాద్ జిల్లా మోమిన్ పేట్ మండల పరిధిలోని ఎన్కెపల్లి గ్రామానికి చెందిన కావాలి మోహన్ కుటుంబానికి కొత్త రేషన్ కార్డు మంజూరు అయింది. దీంతో ఆ కుటుంబ సభ్యులు హర్షం వ్యక్తం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రజల సమస్యలను అర్థం చేసుకుని ఒక్కొక్కటిగా పరిష్కరించడం ప్రారంభించిందని స్థానికులు తెలిపారు. ముఖ్యంగా పేద, మధ్యతరగతి కుటుంబాలకు అవసరమైన రేషన్ కార్డులు, పింఛన్లు, ఇళ్లు వంటి ప్రజా సంక్షేమ పథకాలను వేగంగా అమలు చేస్తోందని ప్రశంసించారు. "మాకు పెళ్లి అయి 9 ఏండ్లు అయ్యింది. ఇప్పటివరకు రేషన్ కార్డు రాలేదు. కానీ ఈ కాంగ్రెస్ ప్రభుత్వం రావడంతో ఇప్పుడు మాకు కార్డు వచ్చింది. ఈ సంతోషాన్ని మాటల్లో చెప్పలేం" అని లబ్ధిదారులు కావాలి మోహన్ పేర్కొన్నారు. ప్రజల ఆకాంక్షలను నెరవేర్చుతూ ప్రతి ఇంటికీ న్యాయం చేయాలనే దిశగా సీఎం రేవంత్ రెడ్డి ప్రభుత్వం కృషి చేస్తోందని గ్రామ ప్రజలు అభినందించారు.

# దీపావళి పండు గా సందర్భంగా ప్రజలు జాగ్రత్తలు తప్పనిసరిగా పాటించాలి

## రాత్రి 8 గంటల నుండి 10 గంటల మధ్య మాత్రమే క్రాకర్లు కాల్చవచ్చలి

## ఏసీపీ శశాంక్ రెడ్డి హెచ్చరిక



**చిలకలగూడ, అక్టోబర్ 19 (ప్రజా జ్యోతి):** దీపావళి పండుగ సందర్భంగా ఎలాంటి అపశ్రుతులు జరగకుండా ప్రతి ఒక్కరూ జాగ్రత్తలు తీసుకోవాలని చిలకలగూడ ఏసీపీ శశాంక్ రెడ్డి తెలిపారు. ప్రజల భద్రత, శాంతి భద్రత పరిరక్షణే పోలీసుల ప్రాధాన్యత అని ఆయన స్పష్టం చేశారు. ఏసీపీ శశాంక్ రెడ్డి మాట్లాడుతూ దీపావళి పండుగను ఆనందంగా బాధ్యతతో జరుపుకోవాలి అన్నారు. తమ కుటుంబం లోని చిన్న పిల్లలు క్రాకర్లు కాల్చేటప్పుడు తల్లిదండ్రులు తప్పనిసరిగా పర్యవేక్షణలో ఉండాలి. సమీపంలో ఇసుక, నీళ్లు, బ్లాంకెట్ వంటి అత్యవసర సదుపాయాలు ఏర్పాటు చేసుకోవాలి. శబ్దం తక్కువగా వచ్చే క్రాకర్లు మాత్రమే కాల్చండి, శబ్ద కాలుష్యాన్ని తగ్గించండి అని అన్నారు. అలాగే విందంగాసుప్రీంకోర్టు మార్గదర్శకాల ప్రకారం రాత్రి 8 గంటల నుండి 10 గంటల మధ్య మాత్రమే క్రాకర్లు కాల్చవచ్చని చెప్పారు. పబ్లిక్ రోడ్ల పై క్రాకర్లు కాల్చడం, లేదా రోడ్ల పై విసరడం హైదరాబాద్ సిటీ పోలీస్ యాక్ట్ సెక్షన్ 67 (%జ%) ప్రకారం నేరమని హెచ్చరించారు. ప్రజలు క్రాకర్లు కొనుగోలు చేసేటప్పుడు తమ వాహనాలను పార్కింగ్ ప్రదేశాల్లోనే నిలిపేయాలి. 18 ఏళ్లలోపు పిల్లలను క్రాకర్ల షాపులకు తీసుకెళ్లరాదు. ఎవరైనా నిబంధనలు ఉల్లంఘిస్తే వారిపై కఠిన చర్యలు తీసుకుంటాం అని ఏసీపీ శశాంక్ రెడ్డి స్పష్టం చేశారు. దీపావళి పండుగ సందర్భంగా క్రాకర్స్ దుకాణాల దారులు నిబంధనలకు విరుద్ధంగా దుకాణంలో ఏర్పాటు చేస్తే వాటిని సీజ్ చేస్తామని తెలిపారు.

# తెలంగాణ ప్రజల కు దీపావళి శుభాకాంక్షలు తెలిపిన వేములవాడ మదన్మోహన్ చారి

## తీన్మార్ మల్లన్న ఆధ్వర్యంలో బీసీల రాజ్యం రాబోతుంది



**సికింద్రాబాద్, అక్టోబర్ 19 (ప్రజా జ్యోతి)** :సికింద్రాబాద్ వాసులకు, తెలంగాణ రాష్ట్ర ప్రజలకు వేములవాడ మదన్మోహన్ చారి, తెలంగాణ రాజాధికార పార్టీ ప్రధాన కార్యదర్శి, దీపావళి శుభాకాంక్షలు తెలియజేశారు. దీపావళి పండుగ సందర్భంలో ప్రజలు సంతోషంతో, భద్రతతో వేడుకలు జరుపుకోవాలని ఆయన ఆకాంక్షించారు. ఆయన మాట్లాడుతూ, కుటుంబంలోని చిన్నపిల్లలు, పెద్దలు క్రాకర్స్ వెలిగించే సమయంలో జాగ్రత్తలు పాటించాలని, ఉత్సాహంలో సురక్షతను ప్రాధాన్యం ఇవ్వాలని ప్రజలకు సూచించారు. దీపావళి పండుగను కేవలం సంబరంగా కాకుండా, కుటుంబంలో ప్రేమ, ఐక్యతను పెంచేది అని ఆయన పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్రం లో తెలంగాణ రాజ్యాధికార పార్టీ అధ్యక్షులు తీన్మార్ మల్లన్న ఆధ్వర్యం లో బీసీల రాజ్యం తెలంగాణలో ఏర్పడబోతుంది అని వేములవాడ మదన్మోహన్ చారి ఈ సందర్భంగా తెలిపారు .

# దీపావళి శుభాకాంక్షలు తెలిపిన పట్నం మహేందర్ రెడ్డి



**చేవెళ్ల అక్టోబర్ 19(ప్రజా జ్యోతి):** తెలంగాణ ప్రజలకు ఉమ్మడి రంగారెడ్డి , మేడ్చల్, వికారాబాద్,తాండూర్ ప్రజలకు తెలంగాణ ప్రభుత్వ చీఫ్ విప్ పట్నం మహేందర్ రెడ్డి దీపావళి పండుగ శుభాకాంక్షలు తెలిపారు. చీకట్లను పారదోలి వెలుగులను నింపే పండుగగా దీపావళిని ప్రజలు జరుపుకుంటారని అన్నారు. తెలంగాణ ప్రజల జీవితాల్లో దీపావళి పండుగ మరిన్ని ప్రగతి కాంతులు నింపాలని వారు ఆకాంక్షించారు. ప్రభుత్వం అందిస్తున్న పథకాలను ప్రజలందరు సద్వినియోగం చేసుకోవాలని ప్రజలంతా సుఖసంతోషాలతో అష్టైశ్వర్యాలతో తులతూగూతూ అభివృద్ధి పథంలో ముందుకు సాగాలన్నారు.

# బషీరాబాద్ లో ఘనంగా ఆర్ఎస్ఎస్ పథ సంచాలన్



**బషీరాబాద్ అక్టోబర్ 19( ప్రజా జ్యోతి)** ఆర్ఎస్ఎస్(రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్) స్థాపించి వంద సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా బషీరాబాద్ మండల కేంద్రంలో ఆదివారం రోజు ఆర్ఎస్ఎస్ పథ సంచాలన్ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించారు. మండల కేంద్రంలోని ద వోలార్ ఒకాస్ పాఠశాల నుండి ప్రారంభించి ప్రధాన వీధుల గుండా పథ సంచాలన్ నిర్వహించారు. స్థానిక ప్రజలు పూల వర్షం కురిపిస్తూ స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆర్ఎస్ఎస్ ప్రతినిధులు మాట్లాడుతూ ఆర్ఎస్ఎస్ వల్ల ఆధ్యాత్మిక చింతన, సేవాభావం దేశభక్తి, హిందూ ధర్మం పునరుద్దరణ ఏర్పడుతుందని తెలిపారు.